రాగం : తాళం : గానం :
రచన : వారణాసి నాగలక్ష్మి సంగీతం : కె. రామాచారి

# 38. మనసు

ప || మనసు కోకిల పాడిందీ, మౌనగీతం
మానసాన కలిగిందీ, మధురమైన కలవరం
అందమైన జీవితం అనురాగ పూవనం
చెలిమిలోని చందనం, పరిమళించు జీవనం || మనసు ||

చ || 1 ఒక శుభోదయం, ఒక సుమగంధం
ఒక మలయమారుతం, ఒక కడలి తరంగం
ఒక లలిత గీతం ఒక మధుర కావ్యం
మనిషి జీవితం నవరాసాల మేళనం || మనసు ||

చ || 2 ఒక నిన్నటి జ్ఞాపకం ఒక రేపటి ఆశయం
ఈ రెండిటి నడుమా ఈనాటి పయనం
ఒక నిన్నటి అనుభవం ఒక రేపటి స్వప్నం
ఈ రెండిటి నడుమా నేటి జీవనం || మనసు ||